## క్లుప్తంగా

### ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం



ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులకు అందజేస్తున్న దాత సత్యనారాయణ

**చీపురుపల్లి:** స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి పట్టణానికి చెందిన గుడ్ల సత్యనారాయణ రూ.18,116 ఆర్థిక సహాయం చేశారు. తన నివాసంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు గంట్యాడ విష్ణు, ఎస్. వి.జి.శ్రీనివాసరావు, అప్పికొండ ఆదిబాబుకు బుధవారం నగదు అందజేశారు. అనంతరం బోర్డు సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో అయ్యప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నామని, మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.

### సేవాగుణం అలవర్చుకోవాలి



నిత్యావసర సరుకులు అందజేస్తున్న జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ సన్యాసిరావు

**కొత్తవలస:** ప్రతి ఒక్కరూ సామాజిక సేవా గుణం అలవర్చుకోవాలని జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వి.సన్యాసిరావు అన్నారు. మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఆయన ట్రస్టు తరఫున 40 మంది ఒంటరి మహిళలకు 12 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఏళ్లగా ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు భేష్ అన్నారు. ప్రధానంగా ఒంటరి మహిళలకు ప్రతీ నెల నిత్యావసర సరుకులు అందిస్తుండడం అభినందనీయమన్నారు. ట్రస్టుకు తనవంతు సాయం అందిస్తానని తెలిపారు. ట్రస్టు చైర్మన్, విశ్వనాథ హరికుమార్, వైస్ చైర్మన్ సంతోష్ కుమార్,భారత్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ కడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

### రూ.35 లక్షలతో ఇంటింట కుళాయిల పనులు



పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు

**గుర్ల:** మండలంలోని మీసాలపేట గ్రామంలో రూ.35.26 లక్షలతో ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులకు ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు బుధవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటికి రక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, డీఎల్‌డీఏ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డి అప్పలనర్సయ్య, రెడ్డి మురళి, అట్టాడ రామకృష్ణ, అట్టాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

### కషాయాల తయారీపై అవగాహన

**వేపాడ:** వరి పంటను ఆశించే చీడపీడల నివారణకు ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా వినియోగించే పలు రకాల కషాయాల తయారీపై చినగుడిపాల గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ సన్యాసమ్మ బుధవారం అవగాహన కల్పించారు. వేప, కానుగ, సీతాఫలం, ఆముదం, ఉమ్మెత్త ,మారేడు, నల్లేరు, తూటికాడ, పచ్చిమిరప చెట్ల ఆకులు, వెల్లుల్లి పాయలు, కలబంద, పొగాకుతో కషాయాలను తయారీ చేయించారు. ఈ కషాయాలను పిచికారీ చేయడం వల్ల రసం పీల్చేపురుగు, పొడ తెగులు, ఇతర తెగుళ్లను నివారించవచ్చని ఆమె తెలిపారు. సర్పంచ్ రామునాయుడు, ఐసీఆర్‌పీలు గోకాడ వెంకటరావు, గోకాడ రామస్వామినాయుడు, బోజంకి రమణమ్మ పాల్గొన్నారు.

### పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**చీపురుపల్లిరూరల్(గరివిడి):** పరిసరాల పరిశుభ్రతతో చాలా వరకు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్,ఎంపీటీసీ పతివాడ గురునాయుడు అన్నారు. గరివిడి మండలంలోని అర్తమూరు గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, పథకాల గురించి వివరించారు. అనంతం చెత్తసేకణ బుట్టలు పంపిణీ చేశారు. వైస్ సర్పంచ్ గులివిందుల పైడితల్లి, నాయకులు సుంకర సత్యం,గంగుపల్లి సత్యం, వార్డు మెంబర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా

- ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



జామి: జె.డి.వలసలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మెరకముడిదాం: సోమలింగాపురంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న నాయకులు



చీపురుపల్లిరూరల్: రావివలస శిబిరంలో ఓపీ నమోదుపై వైద్యాధికారులను ఆరా తీస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

**చీపురుపల్లిరూరల్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని, పేదలకు ఈ కార్యక్రమం ఓ వరమని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా సంపూ ర్ణ ఆరోగ్యంగా ఉండాలనే మంచి ఆలోచనతో ఈకార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఈశిబిరాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్య సమస్యలున్న వారికి ఉచితంగా మందులు అందిస్తారని అన్నారు. అలాగే ఆపరేషన్లు అవస రమైన వారిని ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్‌చేసి రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా ఆప రేషన్లు చేయించనుందని తెలిపారు. ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, మండల నాయకుడు ఇప్పిలి



వేపాడ: సోంపురంలో వృద్ధుడికి కళ్లద్దాలు అందచేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

అనంతం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు, నాయకులు బెల్లాన వంశీకృష్ణ, కొమ్ము చిరంజీవి, పనస వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**కె.పాలవలసలో..**

గరివిడి మండలంలోని కె.పాలవలసలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎంపీపీ మీసాల విజయలక్ష్మి ప్రారంభించారు.ఎంపీడీఓ జి.భాస్కరరావు, సర్పంచ్ మీసా ల ప్రసాదరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు,వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు, పలు పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కొత్తవలస: కంటకాపల్లిలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**పల్లెల్లో సూపర్‌స్పెషాలిటీ వైద్యం**

✔ **గుర్ల:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలతో ప్రజలకు ఊళ్లలోనే సూపర్‌స్పెషాలటీ ఆస్పత్రుల్లో మాదిరిగా వైద్యం అందుతోందని, ఈ శిబిరాలను ప్రజలు సద్విని యోగించుకోవాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు అన్నారు. గు జ్జింగివలసలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. రోగులకు మందులు, వృద్ధులకు కళ్లద్దాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసి నాయుడు, డీఎల్‌డీఏ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వైస్‌ఎంపీపీ తోట తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, ఎంపీడీఓ కల్యాణి, వైద్యాధికారులు స్వప్న కుమారి, షర్మిళ, నాయకులు రెడ్డి అప్పలనరసయ్య, రెడ్డి మురళి, అట్టాడ అప్పలరాజు, అట్టాడ రామకృష్ణ పాల్గొన్నారు.



వేపాడ: సోంపురంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గుర్ల: గుజ్జింగివలసలో వృద్ధులకు కళ్లద్దాలు అందజేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం కె.పాలవలసలో వృద్ధురాలికి హెల్త్ కార్డు అందజేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, తదితరులు

✔ **గజపతినగరం:** స్థానిక గ్రామసచివాలయం -2లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు ప్రారంభించారు. 270 మందికి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, వైద్యాధికారులు సాయి కృష్ణారెడ్డి,అనూజ్‌రాయ్, సుష్మ, ఐసీడీఎస్ పీఓ పి.నాగ మణి, ఎంపీడీఓ కిశోర్‌కుమార్, స్థానిక సర్పంచ్ నరవ కొండమ్మ, ,వైస్ సర్పంచ్ కె.రాము నాయుడు పాల్గొన్నారు.

✔ **మెరకముడిదాం:** సోమలింగాపురంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ప్రారంభించారు. 431 మందికి వైద్యులు వైద్యపరీక్షలు చేశారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. వైస్ ఎంపీపీ తలచుట్లహరిబాబు, ఎంపీటీసీ ఎస్.సీతారామరాజు, ఎస్.కృష్ణమూర్తిరాజు, ఎంపీడీఓ ఎం.రత్నం, తహసీల్దార్ విజయభాస్కర్ పాల్గొన్నారు.



శృంగవరపుకోట: సంతగవిరమ్మపేటలో వైద్యాధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు



గజపతినగరం: గజపతినగరం సచివాలయం-2 వృద్ధురాలికి మందుల కిట్ అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు, ఎంపీపీ జ్ఞానదీపిక



గంట్యాడ: రామవరంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ హైమావతి

✔ **లక్కవరపుకోట :** గంగుబూడి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని మండల జేసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్ సందర్శించారు. శిబిరంలో 299 మందికి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ గొలగాని హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

✔ **గంట్యాడ:** రామవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ పీరుబండి హైమావతి ప్రారంభించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్,తహసీల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి, సర్పంచ్ పీరుబండి పద్మ, ఐసీడీఎస్ పీఓ ఉమాభారతి పాల్గొన్నారు.

### సద్వినియోగించుకోండి

**జామి/కొత్తవలస/వేపాడ:** జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్యశిబిరాల సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరా వు సూచించారు. జామి మండలంలోని జె.డి.వలస, కొత్తవలస మండలంలోని కంటకాపల్లి, వేపాడ మండలంలోని సోంపురంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ఆయన సందర్శించారు. ఓపీ నమోదుతో పాటు ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై వైద్యాధికారులను ఆరా తీశారు. కంటకాపల్లి శిబిరంలో ఎమ్మెల్యే బీపీ, సుగర్ పరీక్షలు చేయించుకున్నా రు. సోంపురంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సంద ర్శించారు. స్థానిక ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజనాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, జామి ఎంపీపీ సబ్బవరపు అరుణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, ఎంపీడీఓ సతీష్, జె.డి.వలస సర్పంచ్ సీహెచ్.రామునాయుడు,ఎంపీటీసీ ముగడ లక్ష్మి, కొత్తవలస జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ నీ లంశెట్టి గోపెమ్మ, కంటకాపల్లి ఎంపీటీసీ బోదల కల్యాణి, నాయకులు మదినా అప్పల రమణ,పి.ఎస్.ఎన్.పాత్రుడు,గొరపల్లి శివ,బొంతల వెంకటరమణ, బోదల సురేష్, వేపాడ ఎంపీడీఓ కూర్మనాథ్‌పట్నాయక్, సోంపురం సర్పంచ్ గంగరాజు,ఎంపీటీసీ సత్యనారాయ ణ, వేపాడ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గబాబు, యూత్ అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. సోంపురంలో వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు.

### ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం

**శృంగవరపుకోట:** సామాన్య, పేద, బడుగు, బలహీన వర్గాల వారందరికీ ఆరోగ్యరక్షణ కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చెప్పారు. సంతగవిరమ్మపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా వీలయినంత వరకూ వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్యసేవలన్నీ గ్రామాల్లోనే రో గులకు అందించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు అవ సరమైన వారిని ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేస్తామన్నారు. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, సర్పంచ్ గోగాడ కళావతి, ఎంపీటీసీ కూనిరెడ్డి శ్రీదేవి, పంచాయతీ విస్తరాణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

### భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**లక్కవరపుకోట:** రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న రీసర్వేతో శాశ్వత పరిష్కారం లభించనుందని ఇన్‌చార్జ్ తహసీల్దార్ వి.రాజేశ్వరరావు తెలిపారు. మండలంలోని లచ్చింపేటలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి రీసర్వే చేస్తోందని, రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఎన్నో ఏళ్ల తర్వాత చేపడుతున్న ఈసర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల సర్వేయర్ గ్రంధి రామం మాట్లాడుతూ గ్రామంలో 198 సర్వే నంబర్లలో 1029.29 ఎకరాల భూమి ఉందని, రోవర్‌తో సర్వే చేసి రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

# పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలి

- ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, వేదికపై ఎంపీ బెల్లాన

**బొండపల్లి:** వైఎస్సార్‌సీపీని ప్రతీ గ్రామంలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సూచించారు. గరుడుబిల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం బుధ వారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 45 రోజుల 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, మండల నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు పల్లె నిద్ర చేయాలని సూచించారు. మరుసటి రోజు ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని దిశా నిర్దేశం చేశారు. నాడు- నేడులో భాగంగా బాగుపడిన పాఠశాలలతో పాటు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్న సేవలపై చర్చించాలని, అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు బి.వి.ప్రభూజీ, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టిముక్కల శివరామరాజువర్మ, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, పార్టీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం పాల్గొన్నారు.

# అవినీతి, పైరవీలకు తావులేదు



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి

**వేపాడ:** సంక్షేమ పథకాల మంజూరు, ప్రభుత్వ సేవలకు సంబంధించి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అవినీతి, పైరవీలకు తావులేదని, పారదర్శకంగా పథకాలు, సేవలు ప్రజలకు అందుతున్నాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొండగంగుబూడిలో బుధవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. మండల, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమపథకాలు అందిస్తున్నామని, ఎక్కడ అవినీతికి తావులేకుండా పథకాలకు సంబంధించిన డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమచేస్తున్నట్లు చెప్పారు. వలంటీర్లు ప్రతి నెలా ఒకటోతేదీన ఉదయాన్నే తలుపు తట్టి అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతు వులకు పింఛన్ అందిస్తున్నారని వివరించారు. నాడు-నేడులో భాగంగా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ గలారి బంగారయ్య, పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ మెరపల సత్యనారాయణ, నాయకులు అవగడ్డ వెంకటరావు, అప్పలసత్యనారాయణ, కన్నబాబు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో దేశానికే ఆదర్శం




కెంగువలో మహిళకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

**మెంటాడ(గజపతినగరం రూరల్):** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని కెంగువ గ్రామంలో బుధవారం రెండో రోజు 'గడప గడపకు మన ప్రభు త్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి లేడని, అది ఒక్క జగనన్నతోనే సాధ్యమైందని అన్నారు.



వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


**వెల్‌నెస్ కేంద్రం ప్రారంభం**

అంతకు ముందు గ్రామంలో రూ.17 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రాన్ని ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్యతో కలిసి ప్రారంభించారు. జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, మండల నాయకులు కరణం ఆదినారాయణ, మండల సురేష్, బెల్లాన త్రినాధరావు, సర్పంచ్ కొండల సూరప్పడు, ఎంపీటీసీ సునీతాకుమారి, స్థానిక నాయకులు లెంక శ్రీను,లెంక గణేష్, మజ్జి రామకృష్ణ, గుడివాడ అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్లు సూరీడు, నారాయణరావుపాల్గొన్నారు.

### పొటాషియం తగిన మోతాదులో వేయాలి

**గుర్ల:** ఎరుపు రంగులోకి మారిన వరి చేనుకు తగిన మోతాదులో పొటాషియం ఎరువు వేయాలని వ్యవసాయ శాస్త్రవేత్త తేజేశ్వరరావు రైతులకు సూచించారు. మండలంలోని వల్లాపురం, దమరసింగి, సొలిపిసోమరాజుపేటలో వరి పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఎరుపు రంగులోకి మారిన వరి చేనుకు ఎకరానికి 20 నుంచి 25 కిలోల పొటాషియం వేయాలని సూచించారు. ఈ-క్రాప్ పూర్తయిన రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని చెప్పారు. ఆయన వెంట ఏఓ తిరుపతిరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

### పాఠశాలల్లో తనిఖీలు



బిల్లలవలస పాఠశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షిస్తున్న డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజీ

**మెరకముడిదాం:** మండలంలోని భైరిపురం, బిల్లలవలస ఉన్నత పాఠశాలల్లో బొబ్బిలి డివిజనల్ డీఈఓ బ్రహ్మాజీ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. రికార్డులు, లెసన్ ప్లాన్లు, విద్యార్థుల నోట్ పుస్తకాలు పరిశీలించారు. మధ్యాహ్న భోజన వంటకాలను రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సమాదానాలు రాబట్టారు. పదోతరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ-1 ఎం.చంద్రశేఖర్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉన్నారు.

## నేటి కార్యక్రమాలు

**పొటూరులో ప్రభుత్వ భవనాల ప్రారంభం**

**వేపాడ:** పొటూరులో గ్రామ సచివాలయం, హెల్త్ వెల్‌నెస్ కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం ప్రారంభించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగన్నాథం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈకార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు, సచివాలయ కన్వీనర్లు హాజరు కా వాలని కోరారు. అలాగే గ్రామంలో నిర్వహించనున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యవేక్షిస్తారని తెలిపారు.

**ఇంగిలాపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'**

**దత్తిరాజేరు:** ఇంగిలాపల్లిలో గురువారం ఉదయం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొంటారని, ముందుగా గ్రామంలో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించి, సమస్యలు తెలుకుంటారని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

**గజపతినగరంలో ఆరోగ్య సురక్ష శిబిరం**

**గజపతినగరం:** స్థానిక గ్రామ సచివాలయం-1లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిశోర్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయం పరిధి ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

**వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం**

**దత్తిరాజేరు:** కోమటిపల్లిలోని కే.వి.ఎన్.కల్యాణ మండపంలో మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం గురువారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరై ' ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహణపై నిదిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. మండల నాయకులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు హాజరు కావాలని కోరారు.